ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

# నేటి కేసరి

NETI KESARI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

ఆదివారం 22 - 12 - 2024 హైదరాబాద్ సంపుటి: 15 సంచిక: 326 పేజీలు : 12 3 వెల : 2/-




## కీలక బిల్లులకు ఆమోదం..

హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది.ఎనిమిది బిల్లులకు ఆమోదం..తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

## మీ ఆటలు సాగవిక..

### సినీ ఇండస్ట్రీకి సీఎం వార్నింగ్..



హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి

సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇవ్వబోనని తేల్చి చెప్పారు. తాము అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని వార్నింగ్ ఇచ్చారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోండన్న సీఎం.. మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోమని తేల్చి చెప్పారు. చట్టం అందరికీ ఒక్కటే అనే విషయం గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు. హీరో అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికంగా ప్రవర్తించాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. పలువురు నాయకులు చేసిన కామెంట్స్‌ను ఆయన అసెంబ్లీలో ఉటంకించారు. తనను నీచంగా తిట్టుకుంటూ పోస్టులు పెట్టారన్నారు. మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తి అడ్డగోలుగా పోస్టులు పెట్టారన్నారు. సదరు హీరో భగవత్ స్వరూపుడు అన్నట్లుగా హంగామా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిని తిట్టడానికి నీచమైన భాషను వాడారన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తుంటే కూడా వాళ్లను ఏం చేయొద్దా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. స్టార్, ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్‌కు ప్రత్యేక ప్రివిలేజ్ ఉందా? అని సీఎం ప్రశ్నించారు. సినిమా వాళ్లు హత్యలు చేసినా విచారణ చేయొద్దంటూ చట్టం చేద్దామా? అని అసెంబ్లీలో ప్రశ్నించారు సీఎం రేవంత్.

## శ్రీతేజ్ కుటుంబానికి భారీ ఆర్థికసాయం ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి

సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. అసెంబ్లీ సాక్షిగా తన కుమారుడు ప్రతీక్ ఫౌండేషన్ పేరు మీద రూ.25 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఇవ్వనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలియజేశారు. మరికాసేపట్లో ఆస్పత్రికి వెళ్లి బాలుడి తండ్రికి చెక్కు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి మంత్రి తెలుకోనున్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పనున్నారు.సీఎం ఆగ్రహం..కాగా, సంధ్యా థియేటర్ ఘటనపై తెలంగాణ అసెంబ్లీలో నేడు సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ముఖ్యమంత్రి మండిపడ్డారు. నటుడు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ఒక్కరోజు జైలుకు వెళ్లినందుకే సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు పెద్దఎత్తున వెళ్లి పరామర్శించారని సీఎం ఆగ్రహించారు. కానీ తొక్కిసలాటలో గాయపడి మృతిచెందిన రేవతి కుటుంబాన్ని ఇంతవరకూ ఏ నేతా పరామర్శించలేదని సీఎం మండిపడ్డారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఇప్పటికీ ప్రాణాలతో పోరాడుతున్నాడని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేస్తే విమర్శలు చేసిన వారంతా బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా సినిమా ఇండస్ట్రీకి సీఎం మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవని స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని హెచ్చరించారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోవాలని, అంతేకాని మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోమని మండిపడ్డారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంతో కొన్ని రాజకీయ పార్టీల నేతలు తనపై అనేక ఆరోపణలు చేశారని సీఎం మండిపడ్డారు.



## అల్లు అర్జున్‌పై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన కామెంట్స్..

హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి



పుష్ప–2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా అల్లు అర్జున్ వ్యవహార శైలిని ప్రస్తావించారు. పుష్ప–2 మూవీ విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందినా హీరో సినిమాను చూసి వెళ్లారని విమర్శించారు. దుర్ఘటనపై బాధ్యత లేకుండా సినిమా చూసి వెళ్లేటప్పుడు అభిమానులకు చెయ్యి ఊపుతూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కామెంట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. సంధ్య థియేటర్ ఘటన విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఆ ఘటనను తప్పు పడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ నటుడిని అరెస్ట్ చేస్తే చాలా రాద్ధాంతం చేశారని.. అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏంటని సీఎం ప్రశ్నించారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందన్నారు. డిసెంబర్ 2వ తేదీన పోలీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం బందోబస్తు కావాలంటూ దరఖాస్తు చేసిందని సీఎం వివరించారు. హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని అందులో పేర్కొన్నట్లు చెప్పారు.అయితే, థియేటర్ యాజమాన్యం చేసిన అభ్యర్థనను పోలీసులు తిరస్కరించారని సీఎం గుర్తు చేశారు. సంధ్య థియేటర్ పరిసరాల పరిస్థితుల దృష్ట్యా.. సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారన్నారు. దరఖాస్తు తిరస్కరించినా సెలబ్రిటీలు థియేటర్‌కు వచ్చారన్నారు. ఈ విషయంలో అల్లు అర్జున్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ రోడ్ షో చేస్తూ థియేటర్‌కు వచ్చారని.. అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట జరిగిందని సీఎం రేవంత్ తెలిపారు.ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయారని సీఎం వివరించారు. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడిన రేవతి కొడుకు చావుబతుకుల్లో ఉన్నాడన్నారు. ఇద్దరు చనిపోయారని పోలీసులు చెప్పినా సినిమా చూసి.. అల్లుఅర్జున్ రూఫ్‌టాప్‌పై చేతులు ఊపుతూ వెళ్లారంటూ సీఎం నిప్పులు చెరిగారు. బాధితులను పరామర్శించేందుకు కూడా హీరో వెళ్లలేదన్నారు. అల్లు అర్జున్‌కు ఏమైందని.. సెలబ్రిటీలు పరామర్శకు వెళ్తున్నారంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు.

## కొండలు, గుట్టలు, లే అవుట్లకు రైతు భరోసా ఇవ్వాలా..

హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి

కొండలు, గుట్టలు, లే అవుట్లకు కూడా రైతు భరోసా ఇవ్వాలా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతు బంధు తీసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా రైతు భరోసాపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అనుచరులం, బంధువులమని వేల కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారు అనుకున్నామని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వారు కాదు తమకు ఆదర్శమని... వాళ్లను ఆదర్శంగా తీసుకుంటే తాము ఇక్కడ ఉండేవారం కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.
2023లో ఓడిపోయారు, ఆ తర్వాత డిపాజిట్లు పోయాయని... ఇకముందు ఊడ్చుకు పోతారని విమర్శించారు. వ్యవసాయ దారులు తమకు ఆదర్శమని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ చిత్ర, విచిత్ర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో సూచనలు ఇవ్వాలని అన్నారు. అబద్ధాల సంఘం అధ్యక్షుడు సభకు రాలేదని ఎద్దేవా చేశారు. ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యలపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 2014 నుంచి16 మధ్య %చీజ=దీ% ప్రకారం రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు. 2019లో డిసెంబర్‌లో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానమిదని.. ఇది అందరూ తలదించుకునే విషయమని చెప్పారు. దీన్ని కూడా కొంతమంది గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడినా మనుషులు మారలేదని... మాటలు మారడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వెనక్కి తిరిగి చూసుకుంటే ఏం జరిగిందో తెలుస్తుందని అన్నారు. వాళ్ల పదేళ్ల పాలనలో చేసిన రుణమాఫీ రూ.16, 909 వేల కోట్లు అని చెప్పారు. వారిచ్చింది వడ్డీకే సరిపోయిందన్నారు. అసలు అలాగే ఉందని... రూ.21 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## చందంపేట: పాఠశాలలో వంటకాల ప్రదర్శన



**చిన్నశంకరంపేట డిసెంబర్ 21 నేటికేసరి**

మండల పరిధిలోని చందంపేట ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ వంటకాల పేరుతో ఆహారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు వివిధ రకాల తెలంగాణ వంటకాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల చైర్మన్ గౌతమి లక్ష్మి, భూపాల్, సభ్యులు చంద్రకళ, హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## మండల కేంద్రంలోని పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**చిన్నశంకరంపేట , డిసెంబర్ 21 నేటికేసరి**

మండల కేంద్రంలోని పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. చిన్నశంకరంపేట లో ప్రాథమిక పాఠశాల శంకరంపేటలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠశాలలో పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంటి వద్ద కూడా పోషకాహారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు 100% పాఠశాలకు హాజరు అయ్యేటట్లు చూడాలని తెలిపారు. అలాగే పాఠశాలల్లోని విద్యార్థులకు ఆఫర్ ఐడీ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 21, నేటికేసరి**



చేపల వేటకు వెళ్లి నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకరంపేట మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామ కిస్టోజిగుంట వద్ద చోటు చేసుకుంది అదే గ్రామానికి చెందిన గంగ కొల్ల గురుపాదం 30 శుక్రవారం రాత్రి చేపల వేటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో శనివారం భార్య రాధ చుట్టుపక్కల వెతకగా కృష్ణాజి కుంటలో మృతి చెంది కనిపించగా భార్య రాధ ఫిర్యాదు మేరకు చిన్న శంకరంపేట ఎస్సై కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోస్టుమాష్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ వెళ్లడంతో నిరాశ్రయులైన కుటుంబం రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరిశీలన



**చిన్నశంకరంపేట , డిసెంబర్ 21 ,నేటికేసరి**

గ్యాస్ సిలిండర్ పేలి ఓ నిరుపేద కుటుంబం నిరాశ్రయులు కాగా శనివారం నాడు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు పరిశీలించారు గ్యాస్ సిలిండర్ పేలడంతోఎంత మేర నష్టం జరిగింది వివరాలను బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు మూడు లక్షల 50 వేల రూపాయల నగదు ఐదు తులాల బంగారం ఇరవై తులాల వెండి పది క్వింటాళ్ల బియ్యము వంట చేసుకునే వంట పాత్రలు బట్టలు ఆధార్ కార్డులు వాహనాలకు సంబంధించిన ఆర్సీలు అన్ని కాలి బూడిదయాయని బాధితులు తెలిపారు సుమారు 10 లక్షల రూపాయల అష్ట నష్టం జరిగినట్లు తెలిపారు రాములు కుమారుడు శ్రీకాంత్ కు స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలిపారు నిరుపేద కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ గారికి నివేదిక పంపి ఆర్థిక సహాయం వచ్చే విధంగా కృషి చేస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రామస్తులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కోలకాని సత్యం



**కొడిమ్యాల: డిసెంబర్ 21 ( నేటి కేసరి)**

కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఇటివల సుంకె హమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కోలకాని సత్యం పరామర్శించారు. అనంతరం మృతుడు కుటుంబానికి 25 కేజిల బియ్యం ,ఒక వెయ్యి రూపాయల నగదును అందజేశారు. కుటుంబ సభ్యులు సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుసత్యం,అనిల్ ,రఘు , వినోద్, ప్రశాంత్ ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితోనే ఆర్థికంగా ఎదగాలి

**–"నూతన మీ సేవను ప్రారంభించిన మేయర్ డిప్యూటీ మేయర్లు"**



**నేటి కేసరి జిల్లా ప్రతినిధి/ జవహర్ నగర్ డిసెంబర్ 21:** యువత స్వయం శక్తితో ముందుకు సాగాలని తద్వారా స్వయం శక్తితో ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్లో శనివారం నూతన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ యువత ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వంపై పూర్తిగా ఆధారపడకుండా స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ముఖ్యంగా చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా స్వయం శక్తితో సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ లాంటి స్కీములను ఉపయోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనలో పెద్దపీట వేస్తుందని తద్వారా ఆర్థికంగా సామాజికంగా ప్రజలు ఉన్నతంగా ఎదుగు తారని తెలియజేశారు. స్థానిక కార్పొరేటర్ గండి రామచందర్ ఆధ్వర్యంలోని పదవ డివిజన్లో నూతన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకులు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

**: జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 21:**

సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం, యోగా అని వీటితో మానసిక, శారీరక ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవను వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్పీ మాట్లాడుతూశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం,యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం ,యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు , సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకుల తో కలసి ఎస్పీ అధికారులు,సిబ్బంది ధ్యానం , యోగా చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు, సి.ఐ శ్రీనివాస్ ,రామ్ నర్సింహారెడ్డి, అరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు ఎస్.ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్న గణిత శాస్త్ర దినోత్సవం



**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21**

స్థానిక పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవమును శనివారం అత్యంత ఘనంగాను, ఉత్సహంగాను జరుపుకున్నారు అని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు గంగాధర్ , ప్రభాకర్ , రామకృష్ణ , సృజన మరియు వాణి అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో అలంకరించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటమును ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల సి ఆర్ ఓ కె. మురళి కృష్ణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు. తరువాత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో గణ నివాళి అర్పించారు. తరువాత పాఠశాలలో విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి,చిత్రలేఖనం మరియు గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు ఘణంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్

**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 21:**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి తహసిల్దార్ కార్యాలయ ను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సంబంధించిన , రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి, మీ సేవ దరఖాస్తులను పరిశీలించారు.ఎమ్మార్వో ఆఫీస్ కు వచ్చే అన్ని ఫిర్యాదు లను స్వతరమే పరిష్కరించాలని సూచించారు. అధికారులకు అందరు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుధను,డిపిఓ,రఘు వరుణ్,ఎమ్మార్వో, మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పర్యవేక్షించిన మేయర్ డిప్యూటీమేయర్లు

**– "హాజరైన ప్రజా ప్రతినిధులు**



**నేటి కేసరి జిల్లా ప్రతినిధి/ జవహర్ నగర్ డిసెంబర్ 21:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇంటింటి సర్వే కార్యక్రమం శరవేగంగా జరుగుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తెలిపారు. శనివారం ఇందిరమ్మ ఇంటింటి సర్వే లో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్లో ఇంటింటి సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఆవాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇంటింటి కార్యక్రమం ప్రారంభించారని, కార్యక్రమంలో భాగంగా సర్వే అధికారులు డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వివరాలు నమోదు చేస్తున్నారు అని ప్రతి ఒక్కరూ తమ వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు విజయ భూమా పాల్, కాంగ్రెస్ సీనియర్ నేతలు గుండ్ల నాగేష్, ఖాతా శ్రీనివాస్, వెంకటయ్య, రవి ,చంద్రమౌళి, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టిఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా అక్కపెల్లి రవీందర్

**కొడిమ్యాల : డిసెంబర్ 21 (నేటి కేసరి )**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామానికి చెందిన అక్కపెల్లి రవీందర్ 2025 సంవత్సరానికి జగిత్యాల జిల్లా ఆర్టిఐ (సమాచార హక్కు చట్టం) అధ్యక్షునిగా నియవించినట్లు ఆర్టిఐ జాతీయ అధ్యక్షుడు పట్టాభిరామ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అక్క పెల్లి రవీందర్ ను పలువురు అభినందించారు.

## ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



**నేటి కేసరి పంద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21 సెట్ చేసినవ్ చూడండి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి మరియు కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చిన్నశంకరంపేట , డిసెంబర్ 21 నేటికేసరి**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ప్రజలు ఉండాలని చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ కళాబృందం ఇంచార్జ్ సురేందర్ ఆధ్వర్యంలో మండల పరిధి చందాపూర్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు .ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా ఇబ్బందులు అయితే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. గ్రామాలలో మూఢనమ్మకాలను నమ్మరాదని, అపరిచితులు ఎవరైనా గ్రామంలో సంచరిస్తే, పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# అన్నపురెడ్డిపల్లిలోని తెలంగాణ సాంఘీక, సంక్షేమ బాలురా ఆశ్రమ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన

## -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక, సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను శనివారం ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి మండలంలో పల్లే ప్రకృతి వనం, వైకుంఠధామం డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన

## -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



**నేటి కేసరి జగిత్యాల డిసెంబర్ 21:**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం ,బతికేపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం కంపోస్ట్ డంపింగ్ యార్డును జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని సూచించారు. వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయంలో ఇబ్బంది లేకుండా చూడాలని, మూత్రశాల గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రహరీ గోడ వరకు పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కలు తొలగించి మంచి మంచి పూల మొక్కలను పెట్టాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. డంపింగ్ యార్డ్ చుట్టూ పరిశీలుస్తూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పెగడపల్లి మండలం ఐతుపెల్లి గ్రామంలో నర్సరీని, అలాగే జామ తోటను పరిశీలించి, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. ఇంకా రకరకాల పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, డిపిఓ, రఘు వరుణ్,ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి






**నేటి కేసరి జగిత్యాల డిసెంబర్ 21**

తాగునీటి సరఫరాలో ఇబ్బందులులేకుండా చూడాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఫిల్టర్ బెడ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ పరిశీలించారు .తీన్ ఖని పరిసర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా సరిగా రావడం లేదని ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురగా వెంటనే స్పందించిన చైర్పర్సన్ అధికారులతో పరిశీలించారు.ప్రతీ రోజు తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా పైప్ లైన్లు ఇబ్బందులు ఉంటే మరమత్తులు చేపట్టి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించాలని పేర్కొన్నారు.ప్రతీ నల్లా కనెక్షన్‌కు సమృద్ధిగా తాగునీరు సరఫరా చేయాలని, నీటి సరఫరా విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ బాలే శంకర్, కౌన్సిలర్ నక్క జీవన్ ఏఈ శరణ్ మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో మురుకు నీరు కలవకుండా శుద్ధి కర్మాగార నిర్మాణానికి అనుమతి

## -ఇవ్వాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్



**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 21**

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శనివారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ధర్మపురి నియోజకవర్గంలోని గోదావరి నదిలో మురుగు నీరు కలవకుండా మురుగునీటి శుద్ధి కర్మాగార ఎస్ టి పి నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూధర్మపురి పట్టణంలో మురుగు నీటి శుద్ధి కర్మాగారం ఎస్ టి పి అందుబాటులో లేకపోవడంతో సైడ్‌డ్రైయిన్‌ల నుండి డ్రైనేజీ నీరు నేరుగా పవిత్ర గోదావరి నదిలోకి చేరి పుష్కరఘాట్‌ల వద్ద నీరు కలుషితమై దుర్వాసన రావడం జరుగుతుందని,దీని కారణంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు చాలా అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఎస్ టి పి నిర్మాణానికి 17 కోట్ల రూపాయల మంజూరుకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని వేములవాడ,కొండగట్టు,ధర్మపురి,కోటిలింగాల పుణ్య క్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్ ను ఏర్పాటు కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయాలపై సానుకూలంగా స్పందించారని ఈ కార్యక్రమంలో తెలిపారు.

# పెగడపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్



**నేటి కేసరి జగిత్యాల డిసెంబర్ 21**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. పెగడపెల్లి మండల కేంద్రంలో శనివారం రోజున పలు వార్డు లలో ఇళ్లులేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తాను అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి. కలెక్టర్ దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రఘు వరుణ్ , తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

## "పిఎస్‌లో ఫిర్యాదు చేసిన కొడుకు".



**నేటి కేసరి జిల్లా ప్రతినిధి/ జవహర్ నగర్ డిసెంబర్ 21:**

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంతోష్ నగర్ లో బీహార్ కు చెందిన భరత్ కుటుంబం కొంతకాలంగా సంతోష్ నగర్లో నివసిస్తున్నారు. భరత్ భార్య మమత (45) గత కొంతకాలంగా మతిమరుపు జబ్బుతో బాధపడుతూ ఇంట్లోనే ఉంటుంది. ఈనెల 20న భరత్ అతని కొడుకు మాను కుమార్ వంపుగూడకు పనికి వెళ్లగా ఇంట్లో మమత ఒకటే ఉన్నది. సాయంత్రం పని ముగించుకొని తండ్రి కొడుకులు ఇంటికి రాగా తల్లి ఇంట్లో కనిపించలేదు. దీంతో మమత గురించి చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కొడుకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లక్ష్మీపూర్ లో మహిళ సాధికారత ఆద్వర్యంలో బేటి బచావో బేటి పడావో



**నేటి కేసరి జగిత్యాల డిసెంబర్ 21**

మహిళా సాదరికత ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకం జగిత్యాల రూరల్ లక్షిపూర్ గ్రామం లో శనివారం రోజున స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్, పేరెంట్స్ కి, పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించారు. హెల్ప్ లైన్ నెంబర్స్ వివరించారు100,112,181,14567,1098,1930 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ గురించి సైబర్ క్రైమ్ గురించి దాని వల్ల జరిగే నేరాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం టీం స్వప్న,గౌతమి,హేమ,హెడ్ మాస్టర్ సరోజన ఉపాధ్యాయ బృందం,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ గణిత మేధావి రామానుజన్

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్




**నేటి కేసరి జగిత్యాల క్రైమ్ డిసెంబర్ 21**

ప్రపంచ గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరని మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి తెలిపారు.జగిత్యాల పట్టణంలోని గౌతమ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం, రామానుజన్ జయంతిని పురస్కరంచుకుని విద్యార్థులు తయారు చేసిన గణితశాస్త్ర నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతు ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని , ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి శ్రీనివాస రామానుజన్ అని, మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి అన్నారు.ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రేణుక కరస్పాండెంట్ కైలాసం- ఉపాధ్యాయులు పిల్లలు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులతో సమీక్ష సమావేశం

## నిర్వహించన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్






**నేటి కేసరి జగిత్యాల డిసెంబర్ 21**

కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ శనివారం రోజున జగిత్యాల జిల్లా అగ్రికల్చర్ ఏవోలు ,డి సి ఓ లు , హార్టికల్చర్, అధికారులతో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్లస్టర్ వారిగా ఆయిల్ ఫామ్ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.వానకాలం సీజన్ క్రాప్ బుకింగ్ మండలాల వారిగా నమోదు వివరాలను తెలుసుకొని పూర్తిస్థాయిలో జిల్లాలో క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాలో పెండింగ్లో ఉన్న ఈ కేవైసీ కానీ 2600 మంది రైతులకు కచ్చితంగా వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. రైతుల యొక్క ఆధార్ కార్డు లింక్ కూడా పూర్తి చేయాలి అని తెలిపారు.జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం ఆయిల్ ఫామ్ సాగును క్లస్టర్ల వారిగా రైతులను మోటివేట్ చేస్తూ రైతులతో ఆయిల్ ఫామ్ సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ క్లస్టర్ల వారిగా ఆయిల్ ఫామ్ సాగుని పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, అగ్రికల్చర్ ఏవోలు, డి సి ఓ లు, హార్టికల్చర్, అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం లో ఘనంగా భజన కార్యక్రమం





**కొడిమ్యాల : డిసెంబర్ 21 ( నేటి కేసరి)**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శనివారము రాత్రి పూజలు నిర్వహించి, ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి భజన బృందం, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్మాణ కమిటి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించిన జగిత్యాల జిల్లా విద్యాధికారి




**నేటి కేసరి జగిత్యాల డిసెంబర్ 21**

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జగిత్యాల జిల్లా విద్యాధికారి కే. రాము ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు డా. గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ కి చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ రేణుక దయానంద రెడ్డి 30 వేల రూపాయల విలువ గల పుస్తకాలు ఒక బీరువాను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి దాతలను అభినందిస్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్. సీతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంద్యాల మహేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపెల్లి గణేశ్, జ్యోతి, వంశి, రమేష్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జమిలితో కొత్త ఎన్నికల వ్యవస్థ

దేశమంతా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ప్రక్రియలో ఒక ముందడుగు వేసింది. డిసెంబర్ 17న జమిలి ఎన్నికలకు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు%-2024,దేశమంతా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ప్రక్రియలో ఒక ముందడుగు వేసింది. డిసెంబర్ 17న జమిలి ఎన్నికలకు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు%-%2024, కేంద్రపాలిత చట్ట సవరణ బిల్లు%-%2024 అనే రెండు ముసాయిదా బిల్లులను లోక్‌సభలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రధాని మోదీ సూచన మేరకు ఈ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించనున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ స్పష్టం చేశారు. దీని ద్వారా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావన కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందరూ ఊహించినట్లుగానే ఈ బిల్లులు రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నాయంటూ ప్రతిపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి రాజ్యాంగ మూల స్వరూపానికి, సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి భంగం కలిగించవని పేర్కొంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రాల అధికారాలను తగ్గించడం లేదా లాగేసుకోవడం జరగదని స్పష్టం చేసింది. జమిలి ఎన్నికలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. రాజ్యాంగ సవరణలు కూడా చేయాలి కాబట్టి దీనిపై పార్లమెంట్‌లో కూడా పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉంటుంది కానీ, ప్రాంతీయ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉండదనే భయంతో ఈ జమిలి ఎన్నికల విధానాన్ని సహజంగానే కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తాయి. అందులోనూ మన దేశంలో ఏ విధానం పైనైనా విభేదాలు తలెత్తగానే పార్టీలు ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించే బదులు త్వరపడి ఏకపక్ష నిర్ణయానికి వచ్చేస్తాయి. కీలకమైన అంశాలపై సామరస్య వాతావరణంలో చర్చ జరగడం చాలా అరుదవుతోంది. ప్రత్యర్థుల భావాలను సానుభూతితో అర్థం చేసుకునే ప్రయత్నం గానీ, తమ వాదనను సాక్ష్యాధారాలతో హేతుబద్ధంగా వివరించి ఎక్కువమందిని తమ మార్గం వైపు ఆకర్షింపజేసుకునే ప్రయత్నం గానీ మన సమాజంలో కొరవడుతున్నాయి.

దేశమంతా ఒకేసారి ఎన్నికలు అనేది మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే అంశం కాబట్టి పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. కేవలం జమిలి ఎన్నికల నిర్వహణ ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే అయితే అది వృథా ప్రయాసే అవుతుంది. ఈ విధానంపై ఇప్పుడు సర్వత్రా కనిపిస్తున్న ఆసక్తిని మన ఎన్నికల వ్యవస్థను మెరుగుపరిచే సదవకాశంగా వినియోగించుకోవడం అవసరం. ఎన్నికల సంస్కరణలు అనగానే నేర చరితులు, పార్టీల విరాళాలు, సంపన్న అభ్యర్థులు, నల్ల డబ్బుతో ప్రచారం, ఓట్ల కొనుగోలు తదితర అంశాలన్నీ ప్రస్తావనకు వస్తాయి. తరచి చూస్తే ఇవన్నీ ఒకే సంక్షోభానికి బహురూపాలు. ఒకే రోగానికున్న రకరకాల లక్షణాలు అని కూడా చెప్పుకోవచ్చు. నేతలు వ్యక్తిగతంగా అవినీతి చేసినా, పార్టీ గెలుపు కోసం చేసినా ప్రజలకు మాత్రం నష్టంలో తేడా ఏమీ ఉండదు. పోయేది ప్రజల సొమ్మే. మనం చేస్తున్న తప్పిదం ఏమిటంటే.. మనం కోరుకుంటున్న లక్ష్యాల్ని సాధించుకోవడానికి, తగిన వ్యవస్థల్ని నిర్మించుకోవడానికి కావలసిన సంస్కరణల కోసం ప్రయత్నించకపోవడం.మన దేశంలో గత ఏడు దశాబ్దాలుగా ప్రజల సమస్యలు మరింత పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ముసుగులో మన దేశంలో జరిగే ఎన్నికలు... ఒక తంతు మాత్రమే అని మనమంతా ఒప్పుకోక తప్పదు. అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళు ్న్నారు తప్ప, ఈ విష వలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టడం లేదు. పేదరికంలో ఉన్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరులైన నేతల నుంచి దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తున్నారు. ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో దైవదూతలు వస్తే తప్ప మార్పు తేవడం కుదరదు అనుకునే చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ వ్యవస్థే మంచిది కాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు పిడివాదులు భావిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి, దాంతో సంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ వినియోగించుకుంటూనే, నూతన వ్యవస్థల నిర్మాణం చేసుకోవాలి. అందుకే ఇప్పుడు ఉన్న ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చేయాలి.పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండాలంటే ఇప్పుడైనా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలూ కలిసి కొన్ని కఠిన నిర్ణయాలు, కొన్ని సంస్థాగత నిర్ణయాలు తీసుకోక తప్పదు. మొదటిది%-% సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను ఎంపికచేసి, వారికి తగిన అధికారాలను, సిబ్బందిని ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించడం. రెండవది%-% నేరగాళ్ళను, ముఠా నాయకులను ఎన్నికలకు దూరంగా ఉంచడం. ఆత్మస్తుతి, పరనింద మాని అన్ని రాజకీయ పార్టీలూ ఇకనైనా పరిస్థితిని మార్చడానికి నడుం కట్టాలి. నాలుగు సీట్లు పోయినా ఫర్వాలేదు, మేం మాత్రం మా పద్ధతి మార్చుకుంటున్నాం అని ప్రజలకు ప్రత్యక్షంగా రుజువు చేయగలగాలి.ఇదే సందర్భంలో ధన రాజకీయాలకు లభిస్తున్న తాత్కాలిక ఆదరణను జన రాజకీయంగా భ్రమింపజేయకుండా... సమర్థులు, నిజాయితీపరులు, ముఖ్యంగా యువత నాయకత్వం బాధ్యతల్ని అందుకోవాలి. వారు వీలున్నంతకాలం చేశాక తమ తర్వాతి తరానికి ఆ బాధ్యతల్ని బదిలీ చేసేలా రాజకీయ, పాలనా, ఎన్నికల వ్యవస్థల్ని మార్చే సంస్కరణల్ని తెచ్చుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం ఇప్పుడు ప్రజల ముందున్న ప్రధాన లక్ష్యం. ఎన్నికల విషయంలో ప్రభుత్వాలు, పార్టీలు, ప్రజలు ఈ వాస్తవాల్ని గుర్తిస్తే... ఖచ్చితంగా జమిలి విధానం ఎన్నికల సంస్కరణలో ఒక కీలక ముందడుగు అవుతుంది.

# యాసంగిలో వరిని నేరుగా విత్తడం అవలంబిద్దాం

## - సాగు ఖర్చును తగ్గించుకుందాం



**నేటి కేసరి వైరా నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 21**

ఖమ్మం జిల్లాలో వరి అనేది ముఖ్యమైన ఆహారపంట. ప్రస్తుత పరిస్థితులలో వరి విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో, నార్లు పోసి, నాట్లు వేయడం అనేది రోజురోజుకి కూలీల కొరతతో, పెరిగిన కూలీల ఖర్చు వలన రైతుకు సాగు ఖర్చులు పెరుగుతుండటం అనేది జరుగుతుంది. అదేవిధంగా నాట్లు ఆలస్యమయ్యి కొన్ని సందర్భాలలో చీడపీడలు లేదా వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా సరైన దిగుబడులు రాక, సాగు ఖర్చు పెరిగి నికర ఆదాయం తగ్గడం జరుగుతుంది. ఈ పరిస్థితులలో వరిని సాంప్రదాయ నాటు పద్ధతిలో కాకుండా ప్రత్యమ్నాయ పద్ధతులైన "నేరుగా వరి విత్తే"పద్ధతి వైపు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపిస్తున్నట్లు గమనించడం జరుగుతుంది. ఈ సంధర్భంలో, ప్రస్తుత యాసంగిలో దమ్ములో నేరుగా వరి విత్తే పద్ధతుల ద్వారా వరిని విత్తుకున్నట్లయితే కూలీల కొరతను అధికమించడంతో పాటు పంటకాలాన్ని 7-10 రోజులు తగ్గి, సాగు ఖర్చును తగ్గించుకొని నికర ఆదాయాన్ని పెంచుకునే వీలుంటుంది.

నేరుగా వరి విత్తే పద్ధతులు :

దమ్ము చేసిన పొలంలో నేరుగా వరి విత్తే పద్ధతుల్లో వరిసాగు విధానం

1) వెదజల్లే పద్ధతిలో వరి సాగు.

2) డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు.

నేలలు :సమస్యాత్మక నేలలు (చౌడు / క్షారము / ఆమ్లము) తప్ప సాధారణంగా వరిని సాగు చేసే అన్ని నేలలు అనుకూలం. ముంపుకు గురయ్యే భూములు సాగుకు అనుకూలం కాదు.

రకాలు :ఆయా ప్రాంతానికి అనువైన రైతుకు ఇష్టమైన ఏరకమైన ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చు.

విత్తన మోతాదు : రకాన్ని బట్టి ఎకరాకు 8-12 కిలోలు అవసరమవుతాయి.

విత్తనశుద్ధి,విత్తనాన్ని మండె కట్టడం : విత్తనాలను లీటర్ నీటికి 1 గ్రాము కార్బెన్డజిమ్ కలిపిన ద్రావణంలో 24 గంటలు నానబెట్టాలి. కిలో విత్తనాలకు లీటర్ ద్రావణము సరిపోతుంది. విత్తనాలను 24 గంటలు నానబెట్టి నానిన విత్తనాలను గోనె సంచిలో వేసి కాని లేదా గోనెసంచి కప్పిగాని 24 గంటలపాటు వుంచాలి. 24 గంటల తర్వాత విత్తనాలు ముక్కు పగిలి తెల్లగా మోను వస్తుంది. రబీ పంట కాలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే విత్తనాలను నానబెట్టిన తర్వాత చలిని బట్టి 24-36 గంటలు మండె కట్టాలి. డ్రమ్ సీడర్ పద్ధతిలో గింజలను ముక్కు పగిలి తెల్లపూస వస్తే సరిపోతుంది. మొలక పొడుగ్గా వస్తే డ్రమ్ సీడర్ నుంచి విత్తనాలు రాలవు కావున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

విత్తే పద్ధతి : వెదజల్లే పద్ధతిలో దమ్ముచేసి చదును చేసిన పొలంలో మండె కట్టిన విత్తనాన్ని పొలమంతా సమంగా పలుచటి నీటి పొర ఉంచి వెద జల్లాలి. పొలంలో ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటలు తీసిన తర్వాత విత్తనాలను చల్లుకున్నట్లయితే మొక్కల సాంద్రత సమంగా ఉండేందుకు వీలుంటుంది.

డ్రమ్ సీడర్ పరికరానికి 4 ప్లాస్టిక్ డ్రమ్ములుంటాయి. ప్రతి డ్రమ్ము 20 సెం.మీ. దూరంలో రెండు చివర్ల వరుసకు 18 రంధ్రాలు ఉంటాయి. ఈ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలి. గింజలు రాలడానికి వీలుగా ప్రతి డ్రమ్ములో కేవలం 3/ 4 వంతు మాత్రమే గింజలను నింపాలి. గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు, వరసకు మధ్య 20 సెం. మీ. దూరంలో గింజలు రాలతాయి. వరుసల్లో కుదురుకు, కుదురుకు మధ్య దూరం 5-8 సెం.మీ. వుంటుంది. ఒక్కో కుదురులో 5-8 గింజలు రాలడం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల (మొలక సరిగ్గా లేకనో లేక పక్షులు తినివేయడం వల్లో) కుదురులోని గింజలు 50 శాతం దెబ్బతిన్నా మిగిలిన 50 శాతం గింజల నుండి వచ్చిన మొక్కల సాంద్రత సరిపోతుంది. రకాన్ని బట్టి గింజలు రాలడాన్ని బట్టి రంధ్రాలను స్టాపర్తో మూసుకోవాలి. సన్న గింజ రకాలకు రంధ్రం వదిలి రంధ్రం మూసేయాలి. ప్రతి 16 వరసులకు అడుగు వెడల్పు కాలిబాటలు ఉంచుకోవాలలీ :

విత్తడానికి అవసరమయ్యే కూలీలు :ఈ పద్ధతిలో ఒక ఎకరా విత్తడానికి కేవలం ఇద్దరు కూలీలు సరిపోతారు.

విత్తడానికి పట్టే సమయం: ఒక ఎకరా విత్తడానికి సాధారణంగా 2 గంటలు సరిపోతుంది. ఒక రోజులో ఒక డ్రమ్ సీడర్ తో 3 ఎకరాల వరకు విత్తుకోవచ్చు.

ఎరువుల యాజమాన్యం : ఈ పద్ధతికి కూడా సాధారణ పద్ధతిలో సిఫారసు చేసిన ఎరువుల మోతాదు సరిపోతుంది. కాకపోతే దమ్ములో నత్రజని ఎరువులు వేయకుండా కేవలం భాస్వరం ఎరువు (పూర్తి మోతాదు) మరియు పొటాష్ ఎరువు (సిఫారసు చేసిన మోతాదులో సగం) మాత్రమే వేయాలి. దమ్ములో కాని, విత్తేటప్పుడు కాని నత్రజనిని వేస్తే కలుపు ఎక్కువగా వస్తుంది. కాబట్టి ఆ సమయంలో నత్రజని ఇచ్చే ఎరువులను వేయకూడదు. నత్రజని ఎరువులను 3 భాగాలుగా చేసి 1/3 భాగం విత్తిన 15-20 రోజులకు, 1/3 భాగం విత్తిన 40-45 రోజులకు మరియు మిగిలిన 1/3 భాగం నత్రజనిని సగం పొటాష్ను విత్తిన 60-65 రోజులకు వేయాలి.కలుపు యాజమాన్యం :నేరుగా గింజలను విత్తడం వలన కలుపు మొక్కలు కూడ వరి గింజలతో పాటే మొలకెత్తుతాయి. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును ఖచ్చితంగా వాడాలి. డ్రమ్ సీడర్ లాగిన లేదా వరి వెదజల్లిన 3 లేదా 4 రోజులలోపు 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ కలుపు మందును ఒక ఎకరం పొలంలో పిచికారీ చేయాలి. విత్తనాలు వేసిన 20-25 రోజులకు ఏ కారణం చేతనైన వెడల్పాటి ఆకులు మరియు సన్న ఆకు కలుపు ఉంటే ఎకరాకు 100-120 మి.లీ. బిస్ పైరిబాకు సోడియం కలుపు మందును పిచికారీ చేయాలి.

డ్రమ్ సీడర్తో విత్తినప్పుడు, విత్తిన 20-25 రోజులకు కోనో వీడర్ ను నడపాలి. కోనో వీడర్ నడపడం వలన వరుసల్లో మొలచిన కలుపు భూమిలోకి కలియబడుతుంది.తర్వాత 10 రోజులకొకసారి 2 సార్లు కలుపు ఉన్నా లేకపోయినా కోనోవీడర్ను వరుసల్లో నడపడం వలన భూమి బాగా కదిలి, వేరు వ్యవస్థకు గాలి, పోషకాలు బాగా అందుతాయి. ఎక్కువ పీచు వేర్లు వృద్ధి చెంది వేరు వ్యవస్థ బలంగా తయారవుతుంది. దీని వలన అధిక సంఖ్యలో పిలకలు పెట్టడం వలన, కంకులు అధికంగా వచ్చి దిగుబడి పెరుగుతుంది. కోనోవీడర్ను నడపాలనుకున్న ముందురోజు సాయంత్రం పొలంలో పలుచగా నీరుపెట్టి కోనోవీడర్ను నడపాలి, ఇలా నడపడం వలన పలుచటి నీటి పొర మీద పళ్ళ చక్రాలకు మట్టి అంటుకోకుండా బాగా దొర్లుతాయి. పైరు పైరిగే దశలో అక్కడక్కడ ముఖ్యంగా సాళ్ళ మధ్యలో వుండే కలుపు మొక్కలను కూలీల చేత తీయించాలి

నీటి యాజమాన్యం : విత్తనం వేసినప్పటి నుంచి పొట్ట దశ వరకు పొలంలో నీరు నిల్వ వుండకుండా కేవలం బురదగా వుంటే సరిపోతుంది. ఎక్కువైన నీరు బయటకు పోవడానికి కాలువలు ఏర్పాటు చేయాలి.

పంటకోత :సాంప్రదాయంగా కూలీలతో నాటు వేసే పద్ధతిలో పోలిస్తే దమ్ములో నేరుగా విత్తే పద్ధతిలో సాగుచేస్తే పంట వారం నుండి పదిరోజుల ముందే కోతకు వస్తుంది. దమ్ములో నేరుగా విత్తే పద్ధతిలో నారుమడి పెంపకం, నారుపీకడం, నాట్లు వేసే పనులపై ఖర్చు ఉండదు. కాబట్టి అధిక నికర ఆదాయం వస్తుంది.

లిడా. కే. రవి కుమార్లి
లిప్రోగ్రాం కోఆర్డినేటర్లి
లికృషి విజ్ఞాన కేంద్రం, వైరా.

# రంగాపూర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

### "జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో"విజయవంతం





**హుజురాబాద్ నేటి కేసరి డిసెంబర్ 21**

హుజురాబాద్ మండల కేంద్రంలోని రంగాపూర్ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం రోజున"జయన్న ఫౌండేషన్"ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, గుడిపాటి సరిత జైపాల్ రెడ్డితో పాటు మాజీ వైస్ ఎంపీపీ, బండి రమేష్ అలాగే రంగాపూర్, రాంపూర్ సర్పంచులు పాల్గొన్నారు.ఈ ఫౌండేషన్ అధ్యక్షులు గుడిపాటి సరితబిజైపాల్ రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో రంగాపూర్ మరియు రాంపూర్ గ్రామాల నుండి దాదాపుగా 250 మందికి వైద్య పరీక్షలైన బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అందులో 60 మందిని నేత్ర వైద్య చికిత్సకు ఎంపిక చేశారు. ఈ 20 మందిని హైదరాబాద్ లోని ఫైనాన్షియల్ జిల్లాలో గల శంకర నేత్ర వైద్యాలయంలో కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటిపోరను తొలగించి 'లెన్స్'వేస్తారు. దీనితో వారికి కంటి చూపు చక్కగా కనబడుతుందని ఫౌండేషన్ అధ్యక్షులు గుడిపాడు జైపాల్ రెడ్డి తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షుడు గుడిపాటి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ..... అవయవాలలో కంటిచూపు ప్రధానమైనదని, కంటి చూపు సక్రమంగా కనబడక వయోవృద్ధులు నాన అవస్థలు పడుతున్నారని, వారి దినచర్యను కంటి చూపు కనపడక సక్రమంగా చేసుకోకపోతున్నారని తెలిపారు. "జయన్న ఫౌండేషన్"ఆధ్వర్యంలో సుమారుగా 1000 మందికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకు నియోజకవర్గంలోని ధర్మరాజు పల్లి, సింగపూర్, కాట్రపల్లి, పెద్ద పాపయ్యపల్లి, మెట్ పల్లి, రంగాపూర్ గ్రామాలలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

**నేడు కందుగుల గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...**

**బిఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ రాక!**

ఆదివారం రోజున కందుగుల గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో "జయన్న ఫౌండేషన్"ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడుతుందని, ఈ శిబిరానికి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ప్రారంభిస్తారని, ఫౌండేషన్ అధ్యక్షుడు గుడిపాటి జయపాల్ రెడ్డి తెలిపారు. కాబట్టి ఆదివారం రోజున నిర్వహించే ఈ ఉచిత వైద్య నేత్ర శిబిరానికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ కంటి చూపును పరీక్షించుకోవాలని, అలాగే కందుగులతో పాటు, ఉప్పల్, కన్నూర్, పాత ఉప్పుల, భీంపల్లి తదితరగ్రామాల ప్రజలు కూడా ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# ఎన్డీఏ ఎంపీలపై దాడి చేసిన రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలి: బీజేపీ

**మల్కాజిగిరి, డిసెంబర్ 21,నేటి కేసరి**



పార్లమెంట్ లో బీజేపీ ఎంపీల పై రాహుల్ గాంధీ చేసిన దాడి ని నిరసిస్తూ శనివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందదర్భంగా వారు మాట్లా డుతూ..అంబే ద్కర్ పేరిట కాంగ్రెస్ చేసిన నీచ రాజకీయాలను నిరసిస్తూ, ఎన్డీఏ ఎంపీలు శాంతియుతంగా పార్లమెంట్ లో నిరసన తెలిపారన్నారు. ఆ సమయంలో సీనియర్లు, మహిళలు అని కూడా గౌరవించకుండాఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యవహరించారని , ఈ క్రమంలో ఎంపీ సారంగి గాయపడ్డారన్నారు. దీనికి కారణమైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, ఆర్ కె శ్రీనివాస్, వీకే మహేష్,రామకృష్ణ, నర హరి తేజ, ప్రసన్న, లక్ష్మణ్, ఉడుత నవీన్, జీడి బాల చందర్ గౌడ్, వెంకట కిషోర్, కిరణ్, సోమ శ్రీనివాస్, పంకజ, సంతోష్ గౌడ్, గణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



**మల్కాజిగిరి, డిసెంబర్ 21,(నేటి కేసరి**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహార ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు అంబటి సురేష్ తో కలిసి ప్రారంభించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవీందర్ రాజు స్టాల్స్ ను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు 40 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ వంటకాలతో చక్కటి సంపూర్ణ ఆరోగ్యానికి సంబంధించిన వివిధ ఆహార పదార్థాలను చక్కగా తయారుచేశారు. తాము తయారుచేసిన విధానాన్ని ఛార్ట్స్ తో ప్రదర్శనతోవివరించారు. చక్కటి ఆహార పదార్థాలను కేవలం 10 రూపాయల చొప్పున విక్రయించి వారి లాభాలను బేరీజు వేసుకున్నారు. ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగిన ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ, కాలనీ అధ్యక్షులు సత్యమూర్తి , స్థానిక నాయకులు బాబు, బ్రహ్మయ్య, రాము, కిషోర్, గోపి,జగదీష్ పూర్వ విద్యార్థి ప్రతాప్, పాఠశాల ఉపాధ్యాయులు పాపిరెడ్డి, మల్లేశ్వరి, వేణుగోపాల్, కిష్టయ్య,కళ్యాణి, స్వాతి, వాణి,సునేత్రి తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో ప్రత్యేక ఆఫర్లతో మైన్ డైమండ్ ఫెస్టివల్ ప్రారంభం

**ఉప్పల్, డిసెంబర్ 21 నేటి కేసరి**

బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంలో మైన్ డైమండ్ ఫెస్టివల్'ను ఆవిష్కరించింది. మలబార్ ప్రత్యేక బ్రాండ్ 'మైన్' డైమండ్స్ నుండి అత్యుత్తమ వజ్రాభరణాలను ప్రదర్శించే ఈ ఫెస్టివల్, 2024 డిసెంబర్ 07 నుండి 2025 జనవరి 12 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూముల్లో నిర్వహించబడుతుంది.'మైన్ డైమండ్ ఫెస్టివల్' సందర్భంగా వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపును ఆస్వాదించడానికి మరియు పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై 100% మార్పిడి విలువను పొందడానికి వినియోగదారులకు ప్రత్యేక అవకాశాన్ని పొందుతారు. తమ కస్టమర్లకు సాటిలేని విలువను అందిస్తూనే వజ్రాల ప్రకాశాన్ని మరియు ఆభరణాల అందాలను వేడుకగా జరుపుకోవడానికి మలబార్ ఈ ఫెస్టివల్ రూపొందించింది.మిరుమిట్లుగొలిపే సాలిటైర్లు, సొగసైన పార్టీ వేర్, వెర్సటైల్ క్యాజువల్ పీసెస్ మరియు అద్భుతమైన వివాహ ఆభరణాల ఎంపికలతో సహా అద్భుతమైన వజ్రాభరణాల శ్రేణిని ఈ మైన్ డైమండ్ ఫెస్టివల్ అందిస్తుంది. విభిన్న అభిరుచులు మరియు వివిధ సందర్భాలకు సరిపోయే ఈ సేకరణల్లో స్టేట్మెంట్ నెక్లెస్లు, మిరుమిట్లు గొలిపే చెవి పోగులు, సున్నితమైన స్టడ్స్, టైమ్ లెస్ రింగ్స్ ఉన్నాయి. అన్ని



వయసులు వారికి మరియు విభిన్న అభిరుచులు కలిగిన కస్టమర్లకు మలబార్ గోల్డ్, డైమండ్స్ యొక్క విస్తృతమైన ప్రత్యేకమైన ఎంపికలు ఈ ఫెస్టివల్ లో అందుబాటులో ఉంటాయి. భారతదేశంలో విశ్వసనీయ మరియు అందరూ ఇష్టపడే ఆభరణాల బ్రాండ్గా 'మైన్' నిలిచింది.ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ తమ ఉత్సాహాన్ని పంచుకుంటూ,"చక్కదనం మరియు ప్రత్యేకత రూపుదిద్దుకున్న ఆభరణాలను అందించడం కోసం అచంచలమైన మా ప్రయత్నంలో భాగంగా మా వజ్రాభరణాల సేకరణల యొక్క అసమానమైన వైభవాన్ని ఆస్వాదించడానికి మా కస్టమర్లను ఆహ్వానిస్తున్నాము. అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించబడిన ఈ ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, ప్రేమ, నిబద్ధత మరియు మరపురాని సుమధుర క్షణాలను అందిస్తాయి. కలకాలం నిలిచిపోయే వజ్రాల ఆకర్షణతో, జీవితంలోని అసాధారణ క్షణాలకు మెరుపులు జోడించాలనే మా లక్ష్యానికి, నాణ్యత మరియు ఖచ్చితత్వం పట్ల మాకున్న అంకితభావానికి 'మైన్ డైమండ్ ఫెస్టివల్' ఒక నిదర్శనం అన్నారు.

## యాప్రాల్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**మల్కాజిగిరి, డిసెంబర్ 21,(నేటి కేసరి**

యాప్రాల్ లో నియమ నిబంధనలకు విరుద్ధంగా వెలసిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెర్ర చేశారు. అనుమతి లేకుండా జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఇటీవల తెలంగాణ కేసరి పత్రికలో కథనం. వెలువడింది.దీంతోపాటు పలు పత్రికలలో అక్రమ నిర్మాణాలను వెలుగులోకి తీసుకుని రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు శనివారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది వాటిని కూల్చివేశారు.ఏసీపీ బాల శ్రీనివాస్ నేతృత్వంలో ఈ కూల్చివేత కొనసాగింది. శైలి గార్డెన్ చౌరస్తాలో గ్రౌండ్ 1 నివాస అనుమతికి విరుద్ధంగా వాణిజ్య ఉపయోగం కోసం అనధికారికంగా అమర్చిన రోలింగ్ షట్టర్ లకు సంబంధించి అనధికార నిర్మాణాలుగా గుర్తించివాటిని కూల్చివేశారు. బాపూజీ నగర్ లో చౌరస్తాలో స్టిల్ట్ ప్లస్ 2 అనుమతి పొంది, పై అంతస్తులలో అనధి కారికంగా నిర్మించిన 3, 4 5 అంతస్తులను కూల్చివేశా రు. అదే విధగా శాంతినగ ర్, యాప్రాల్ వద్ద అనుమ తించబడిన గ్రౌండ్ 1 పై అంతస్తులకు మించి అదనంగా 2వ అంతస్తు, పెంట్హౌస్ నిర్మించడంతో వీటిని కూడా కూల్చి వేశారు.ఈ సందర్భంగా ఏసీపీ బాల శ్రీనివాస్ మాట్లాడుతూ...తమ అనుమతి లేకుండా నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని నిర్ధాక్షిణ్యంగా కూల్చి వేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఘనంగా శ్రీ అయ్యప్ప మహాపడి పూజ

### ఆధ్యాత్మికతతోనే మానసిక సంతృప్తి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, డిసెంబర్ 21,నేటి కేసరి**

ఆధ్యాత్మికతతోనే మనిషికి ఆధ్యాత్మికతతోనే మానసిక సంతృప్తి లభిస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయినపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన తనయుడు మర్రి దీరన్ రెడ్డి మొదటి సారి అయ్యప్ప దీక్ష చేపట్టి, అయ్యప్ప పడి పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,తన సతీమణి మర్రి మమతా రెడ్డి దగ్గరుండి అయ్యప్ప పూజ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పూజకు మల్కాజిగిరి నియోజక వర్గంలో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు భారీగా విచ్చేసి ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు. శ్రీ అయ్యప్ప పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తి గీతాలు పాటలు ఆకట్టుకు న్నాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప భక్తులనుద్దేశించి మాట్లాడుతూ, తన నివాసంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించ డం చాలా సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప స్వాములు ఎంతో నియమ నిష్టలతో మండల దీక్ష చేపట్టి, చలికాలంలో కూడా బ్రహ్మమూహూర్తంలో నిద్ర లేచి చన్నీళ్ళ స్నానం ఆచరించి ఉదయాన్నే పూజ చేయడం, కాళ్ళకు చెప్పులు లేకుండా ఉండడం వంటి కష్టమైన దీక్షను ఎంతో ఇష్టంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా యువత అధికంగా అయ్యప్ప దీక్షలు చేపట్టడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకుని దీవెనలు అందుకున్నారు.

## కల్లడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నేటి కేసరి, ఆర్మూర్, డిసెంబర్ 21:**

ఆలూర్ మండలం కల్లెడి గ్రామంలో 6 గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రోజున బీజేవైఎం ఆలూర్ మండల అధ్యక్షులు గంగోల్ల ప్రళయ్ తేజ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రళయ్ తేజ్ మాట్లాడుతూ కల్లడి గ్రామంలో ప్రజలు ఎవరైనా అనారోగ్య రీత్యా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఖర్చులను సీఎంఆర్ ద్వారా ఇప్పిస్తానని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి అనారోగ్యంతో ఉంటే ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎల్ఓసి ఇప్పించి వైద్య సేవలు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మధు, అర్జీత్,అరుణ్, సిరికొండ సాయికుమార్, భూమయ్య, నాగేష్, వెంకటేష్, అశోక్, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప బిక్ష, యజ్ఞం

**నేటి కేసరి ఆర్మూర్, డిసెంబర్ 21:**

ఆర్మూర్ పట్టణం రాంనగర్ లో నివసించే ప్రముఖ వ్యాపారి, సీనియర్ క్రీడాకారుడు వందన లక్ష్మీనారాయణ, స్వరూప దంపతులు స్వగృహంలో శనివారం అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేక సంవత్సరాలుగా వందన లక్ష్మీనారాయణ అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి పూజలు చేస్తారు. ఆయన స్వగృహంలో సత్యనారాయణ వ్రతం చేసి పూజలు చేశారు. అదేవిధంగా కుమారుడు కోడలు, కూతురు అల్లుడుతో యజ్ఞం చేయించారు. సత్యం పంతులు, రాజు పంతులు ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమం వేదమంత్రోత్సవాల మధ్య జరిగింది. బిక్షలో అయ్యప్ప స్వాములతో పాటు నాన్ స్వాములు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని భిక్ష అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రమేష్, ఇమ్యూనైజేషన్ జిల్లా అధికారి డాక్టర్ అశోక్, కౌన్సిలర్ గంగా మోహన్ చక్రు, మాజీ కౌన్సిలర్ గుద్దేటి రమేష్, క్షత్రియ సమాజ్ అధ్యక్షుడు రెడ్డి ప్రకాష్, మాజీ అధ్యక్షుడు పడాల్ గణేష్, ఉపాధ్యక్షుడు జెస్సు ఆనంద్, సభ్యుడు బొబిడే గంగా కిషన్, అల్జాపూర్ దేవేందర్, ఎల్ఐసి భాస్కర్, బారడ్ కృష్ణ, స్నేహితులు,



బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

**నేటి కేసరి తొగుట డిసెంబర్ 21**







ప్రాథమికోన్నత పాఠశాల చందాపూర్ లో శనివారం రోజున ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వెంకట్రావు పేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి నహిమ కౌసర్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది వారితోపాటు టిఎంఎఫ్ తొగుట మండల అధ్యక్షులు బాలరాజు గణిత దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం ను చూసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్ ఉపాధ్యాయ బృందం రాంబాబు నగేష్ రాజలింగం అరుణ శ్రీ పాల్గొంచుకోవడం జరిగింది.

## లీకేజీలను అరికట్టి మౌలిక వసతులు కల్పించాలని ఎన్ఎస్-ఎల్ ఈస్ట్ కౌంటీ టవర్స్ ఫ్లాట్ల యజమానుల ధర్నా






**ఉప్పల్, డిసెంబర్ 21నేటి కేసరి**

ఉప్పల్ లోని క్రికెట్ స్టేడియం ముందు గల ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ టవర్ అపార్ట్మెంట్ వద్ద ప్లాట్ యాజమానులు శుక్రవారం ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి రామంతపూర్ ప్రధాన రహదారి రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్-ఎల్ ప్రధాన కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి టవర్ లో 24 అంతస్తులు 900 ప్లాట్లు 300 కుటుంబాలు నివసిస్తున్న ఫ్లాట్లలో భారీగా లికేజీలతో ప్లాట్ యాజమానులు ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. మెయింటనెన్స్ చార్జీలు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు. కానీ మెయింటనేన్స్ మాత్రం శూన్యం అంటూ ప్లాట్ యాజమానులు ఆందోళనకు దిగారు.24 అంతస్తుల రెండు టవర్స్ లో మొత్తం 900ప్లాట్స్, టవర్ 1 పూర్తి అయింది సుమారు సమత్సర కాలం నుండి 300 కుటుంబాలు నివాసం ఉంటున్నారు.. టవర్ 2 ఇంకా నిర్మాణంలో ఉందని తెలిపారు.కొనుగోలు చేసిన ప్లాట్ యజమానులకు రేరా నిబంధనల ప్రకారం వసతులు ఉండాలి కానీ ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ కంపెనీపై ప్లాట్ యాజమానులు మండిపడుతున్నారు.గతంలోనూ అనేక సార్లు నిరసనలు వ్యక్తం చేసిన సమస్యలు మాత్రం యధావిధిగా ఉన్నాయే తప్ప, సంస్థ సమస్యను తీర్చుటకు చర్యలు చేపడుతాలేదని ప్లాట్ యాజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీ సమస్యను పరిష్కరించి, నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ వి రమణ, డాక్టర్ వెంకటేష్ రావు, పురోషోత్తం, జితేంద్ర, మంజుల, సత్యవాణి, సుజాత, పుష్ప, స్వప్న, ప్రతిభ, రూప లతోపాటు పెద్ద ఎత్తున ఫ్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది

### - ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ పద్మ

**నేటి కేసరి,యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 21**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే "పేరెంట్స్ టిచర్స్ మీటింగ్" (పి టి ఎం) లో భాగంగా శనివారం "తెలంగాణ ఆహారోత్సవ'' కార్యక్రమాన్ని భువనగిరిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,బంజారాహిల్స్ లో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ... పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు, పౌష్టికాహారం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని ఆమె అన్నారు.అందులో భాగంగా పేరెంట్స్ మరియు టీచర్స్ సహకారంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని ఆమె అన్నారు.పౌష్టికాహారం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.రాజిరెడ్డి,జి.శంకర్,బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్ కుమార్,కొడారి వెంకటేష్,పేరెంట్స్ రేష్మ,చిన్న,నరేష్,అశోక్,నర్మద, గంగ,రాధిక,పుష్పలత ఉపాధ్యాయులు శ్రీలత,రజినీ దేవి,కళ్యాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏడాది పాలనలో విప్లవాత్మక మార్పులు



**నేటి కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్ 21**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన ఒకే ఒక్క ఏడాది కాలంలోనే అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగించడంతో రికార్డులు తిరగరాసిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుండమోని జయమ్మ, మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిరోజూ 18 గంటల కష్టంతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. ప్రధాన ఘనతలు రుణమాఫీ రూ.21వేల కోట్ల రుణమాఫీతో రైతులకు భారీ ఉపశమనం కలిగింది. ఉద్యోగ కల్పన ఏడాదిలో 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. సమాజ సేవ పథకాలు మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల విలువైన ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించడం లాంటి పథకాలు అమలులో ఉన్నాయి. విద్యలో పురోగతి 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, 8 మెడికల్ కాలేజీల ప్రారంభం, 16 నర్సింగ్ కాలేజీల ఏర్పాటుతో విద్యారంగంలో నూతన ప్రస్థానం. పారిశ్రామిక అభివృద్ధి రాష్ట్రానికి 35వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 30వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. రైతుల సంక్షేమం వరి పంటకు ప్రోత్సాహం అందించి, ప్రతి క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించడం జరిగింది. అభివృద్ధి పనులు హైదరాబాద్ నగరాభివృద్ధి కోసం వంతెనలు, కారిడార్లు, నాలాల విస్తరణ పనులు వేగవంతమయ్యాయి. మూసీ నది పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు. విలేకరుల సమావేశం అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ప్రజల ఆశయాలను నెరవేర్చడానికి దారితీస్తోందని నాయకులు అన్నారు.

నేటికేసరి



# ఖబర్దార్ అంబేద్కర్ ద్రోహులారా






**కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం**

**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అమిత్ షా అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని భారీ నిరసన ర్యాలీ**

**మద్దతు పలికిన దళిత,గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాలు**

**నేటి కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్: 21**
అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్త్ రఫ్ చేసి అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలనిసామాజిక దళిత, గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేసారు. కిసాన్ పరివార్ సభ్యుడు (ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు)గుగులోతు శివవర్మ నాయక్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మహబూబాబాద్ బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని భారీ నిరసన చేపట్టారు.అమిత్ షా ఖబద్దార్ , అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో మానుకోట పట్టణంలో మార్మోగించారు.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు.సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వివేక్ మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో, అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన గౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.. దళిత,గిరిజన,ప్రజా సంఘాల,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు డివై గిరి,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, కిషన్ నాయక్,నీరుడు సమేల్, కన్నా,విద్యార్థి జన సమితి మనోజ్, లు మద్దతు పలికి మాట్లాడారు.అమిత్ షా మరియు బిజెపి పార్టీ ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారుఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్ బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన వి ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సామజిక వేత్త గుగులోత్ కిషన్ నాయక్, విష్ణు నాయక్, గోర్ సేన బిచ్చు నాయక్,హరి నాయక్,ఎల్ హెచ్పిఎస్ జిల్లా నేతలు శ్రీను నాయక్, జిల్లా నాయకులు గుగులోతు వెంకటేష్ నాయక్,బానోతు జవహర్లాల్ నాయక్, కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు ఎదలి వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య డిమాండ్**




**నేటి కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ :21**
కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని సి పి ఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య డిమాండ్ చేసారు.శనివారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్లో అలువా వీరయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశం లో నాగయ్య మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కను పార్లమెంటు సాక్షిగా అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు హోం మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. భారత పార్లమెంట్ చరిత్ర లో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత పై వ్యంగ్యంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బిజెపి మనువాద ధోరణి మరోసారి పార్లమెంటు సాక్షిగా బయట పడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం పార్లమెంట్ ప్రతిష్టను ఆ గౌరవ పరచడం రాజ్యాంగ విలువలను అవమానించడమే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవి అనుభవించడం అలాంటి గొప్ప మహానుభావునీ అవమానించడం అవహేళన చేయడం బిజెపి రాజనీతికి నిదర్శనం అన్నారు. ఆదాని కుంభకోణాలు బయటపడకుండా ఉంచేందుకు జమిలీ ఎన్నికలు అని కొత్త ఎజెండాను దేశ ప్రజల ముందుకు తీసుకురావడం అవినీతిపరులను కాపాడడం కోసమే అన్నారు. దేశ ప్రజలను మరింత దరిద్రంలోకి దిగజార్చే ప్రయత్నంలో భాగమే జమిలి ఎన్నికలన్నారు. ప్రజా సమస్యల ఏజెండాను పక్కదారి పట్టించే విధంగా పార్లమెంట్ సమావేశాల సమయం వృధా చేయడం సరైనది కాదన్నారు. యావత్ భారత సమాజాన్ని అవమానపరిచే విధంగా అంబేద్కర్ ని అవమానపరిచే వాక్యాలపై మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్. కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. గుణగంటి రాజన్న. ఆకుల రాజు. కందునూరి శ్రీనివాస్. కుంట ఉపేందర్ .జిల్లా కమిటీ సభ్యులు. మండల కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు. సిటీ కమిటీ సభ్యులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో మొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



**నేటి కేసరి తొగుట డిసెంబర్ 21**
తొగుట..మొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం -2024 సందర్భంగా తొగుట సీఐ లతీఫ్ ఆధ్వర్యంలో తొగుట ఎస్సై రవికాంతరావు, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, బేగంపేట్ ఎస్సై మహిపాల్ రెడ్డి మరియు సర్కిల్ సిబ్బంది అందరూ తొగుట పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో యోగ చేయడం జరిగింది. ఇట్టి ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐ తొగుట మాట్లాడుతూరోజు యోగ చేయడం వల్ల ఎలాంటి గుండెజబ్బులు కానీ ఒత్తిడి కానీ లేకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు అందరూ యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు



## ప్రేమ కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్ డిసెంబర్ 21 నేటి కేసరి**
రామంతపూర్ లోని అవే మరియా స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మానవుడిలో ప్రేమ ,క్షమగుణం పెంపొందాలి అనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణనియమని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు ప్రభువు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ పర్వదినాన్ని ఉప్పల్ ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, స్కూల్ యాజమన్యం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం



**నేటి కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్ 21**
రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్, జి. సుధీర్ బాబు, ఐపీఎస్ ఆధ్వర్యంలో శనివారం రోజున అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం గ్రామంలోని (ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ) రెసిడెన్షియల్ స్కూల్ %ు% జూనియర్ కళాశాలలో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం కామినేని హాస్పిటల్స్ మరియు రాచకొండ పోలీసుల సంయుక్త సహకారంతో నిర్వహించబడింది. ఈ హెల్త్ క్యాంప్‌లో పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఆప్తాల్మాలజీ, డెర్మటాలజీ, డెంటల్ వంటి 5 విభాగాలకు చెందిన వైద్యులు 459 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్‌కు చెందిన 30 మంది వైద్యులు, 16 మంది పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే హాస్పిటల్ సూపరింటెండెంట్, ఏసీపీ వనస్థలిపురం, ఎంపీఓ హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ మరియు రాచకొండ పోలీస్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో మరియు అవసరమైన వైద్య సేవలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. రాచకొండ పోలీసుల ఈ సామాజిక బాధ్యతా కార్యక్రమానికి అందరూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## పాఠశాలకు సామాగ్రిని సమకూర్చడం అభినందనీయం



**నేటి కేసరి రామన్నపేట,డిసెంబర్ 21**
ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సామాగ్రిని సమకూర్చడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు అన్నారు.మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన ముక్కాముల శ్రీనివాస్ తండ్రి ముక్కాముల లింగయ్య జ్ఞాపకార్థంగా కక్కిరేణి ఉన్నత పాఠశాలకు పదివేల రూపాయల విలువైన స్కూల్ బ్యాండ్ మరియు ఆటోమేటిక్ బెల్ ను శనివారం ఆయన కుమారుడు ముక్కాముల శ్రీనివాస్ బహుమతిగా ఇచ్చినారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులుహనుమంతరావు మాట్లాడుతూ...పాఠశాలలో చదువుకున్న యువత ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాల కొరకు సహాయ సహకారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు.అన్ని వసతులు కల్పించుకునే విధంగా గ్రామస్తులు పాఠశాల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆయన కోరారు.అనంతరం పాఠశాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజన్ బాబు,శ్రీనివాసరావు,గ్రామస్తులు పిట్ట రాంరెడ్డి,సోమనబోయిన వెంకటాద్రి,బాసాని స్వామి,నరసింహ,కన్నెబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


## మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్షుడుగా గొంగులూరి వేణుగోపాల్ శర్మ ఏకగ్రీవ ఎన్నిక**
**అతని ప్యానల్ కూడా ఏకగ్రీవ విజయం.**




**ఉప్పల్, డిసెంబర్ 21 నేటి కేసరి**
మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్ ఈస్ట్ కళ్యాణ్ పురిలో ఈ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. అధ్యక్షుడుగా గొంగులూరి వేణుగోపాల్ శర్మతో పాటు అతని ప్యానల్ మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికలలో వేణుగోపాల్ శర్మ ప్యానల్ విజయం సాధించింది. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల మూడు సంవత్సరాల పదవీ కాలం పూర్తి కావడంతో శుక్రవారం ఎన్నికలు జరిగాయి. అయితే గొంగులూరి వేణుగోపాల్ శర్మ ప్యానల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. దాంతో ఎన్నికల నిర్వాహకులు వీరి ఎన్నికలను ఏకగ్రీవ ఎన్నికలుగా ప్రకటించారు. గతంలో ఇలా ఏకగ్రీవ ఎన్నికలు జరగలేదు. గత ప్యానల్ చేసిన సేవలకు గుర్తింపుగా మళ్ళీ అదే ప్యానల్‌ను మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ తమపై వున్న నమ్మకంతో కెమిస్ట్ అండ్ డగ్రిస్ట్ సోదరులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరికీ తమపై వున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని వాగ్దానం చేశారు. మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ ఎల్ల వేళలా అందుబాటులో వుంటామని, వారికి ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా చూస్తామని చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, ప్యానల్ సభ్యులను ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో ఎదుర్కొనాల్సిన సమస్యలపై కొద్దిసేపు చర్చించి, సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడుగా గొంగులూరి వేణుగోపాల్ శర్మ ,ప్రధాన కార్యదర్శిగా తిరుమల్ రెడ్డి, నాగరాజు ట్రెజరర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు , టిటిసిడిఏ పరిశీలకులుగా ఆర్గనైజింగ్ సెక్రటరీలు గాలిపెల్లి నరసయ్య , బోడ రవీందర్, ఎన్నికల అధికారిగా పి కిరణ్ కుమార్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ప్యానల్ ను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు.

## కొత్తపేట్‌లో శ్రీ వైభవం షాపింగ్ మాల్ ప్రారంభం



**నేటి కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్ 21**
కొత్తపేట్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వైభవం షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మరియు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా షాపింగ్ మాల్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి చలమల్ల కృష్ణా రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి గారు మరియు ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఈ షాపింగ్ మాల్ ప్రజలకు అధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి రావడం ఆనందదాయకం. ఇది స్థానిక అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, ప్రజలకు అవసరమైన అన్ని వస్తువులను ఒకేచోట అందించగలదు అని పేర్కొన్నారు. ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, మాల్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. శ్రీ వైభవం షాపింగ్ మాల్ త్వరలోనే కొత్తపేట్‌లో షాపింగ్ ప్రేమికులకు ముఖ్య ఆకర్షణగా మారనుంది.

# బిజినెస్

# సంపన్నుల పెట్టుబడులూ స్థిరాస్తిపైనే



దిల్లీ: సంపాదించే ఆదాయంలో కొంత భాగాన్ని పెట్టుబడి పెట్టడం అందరూ చేసేదే. మధ్య తరగతి వారు స్థిరాస్తి, పసిడి వంటి వాటిల్లో పెట్టుబడి పెడుతుంటారు.కోట్ల రూపాయల నికర విలువ కలిగిన సంపన్నులూ అందుకు భిన్నమేమీ కాదు. తమ సంపదలో 32 శాతాన్ని దేశ, విదేశాల్లోని స్థిరాస్తులు/నివాసాలపైనే ఖర్చుపెడుతున్నారు.'ది వెల్త్ రిపోర్ట్ 2024' పేరిట విడుదల చేసిన నివేదికలో స్థిరాస్తి కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ ఈ విషయాన్ని వెల్లడించింది. నివేదికలోని ముఖ్యాంశాలు..దేశంలోని అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిద్యువల్స్(యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ) అంటే 30 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.250 కోట్లు) అంత కంటే అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు.. తమ సంపదలో 32 శాతాన్ని నివాస స్థిరాస్తిపైనే పెడుతున్నారు.సగటున ఒక్కో సంపన్నుడు 2.57 ఇళ్లు కలిగి ఉన్నారు. 2023లో తమ అదనపు ఇళ్లను 28% మంది అద్దెకిచ్చారు.2024లో 12% మంది కొత్త ఇల్లు కొనుగోలు చేశారు. గతేడాదీ ఇంతే మంది కొత్త ఇంటిని తీసుకున్నారు. అంతర్జాతీయంగా 2024లో 22% మంది మరో ఇంటిని సొంతం చేసుకున్నారు.అగ్రగామి 10 విలాస నివాస మార్కెట్లలో ముంబయి కూడా ఉంది. ఈ జాబితాలో మనీలా(26% వృద్ధి) అగ్రగామిగా ఉండగా.. దుబాయ్(16%) రెండో స్థానానికి దిగి వచ్చింది. బహమాస్(15%), అల్గేర్వ్(12.3%), కేప్ టౌన్(12.3%) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.2022లో దిల్లీ 77వ ర్యాంకులో ఉండగా.. 4.2% వృద్ధితో 37వ స్థానానికి చేరింది. 2.2% వృద్ధితో బెంగళూరు కూడా 63వ స్థానం నుంచి 59కి చేరింది.100 నివాస మార్కెట్లలో 80 సానుకూల వృద్ధిని కనబరచాయి.అమెరికా(3.6%)తో పోలిస్తే ఆసియా పసిఫిక్(3.8%) బలంగా కనిపిస్తోంది.

విలాస వస్తువులపైనా..సంపన్నులంటే గుర్తుకొచ్చేదే విలాస వస్తువులు. వీరు తమ వద్ద పెట్టుబడి పెట్టదగ్గ సంపదలో 17 శాతాన్ని విలాస (లగ్జరీ) వస్తువులపై వెచ్చిస్తున్నారు. వాచీలు, కళాఖండాలు, ఆభరణాలపై ఖర్చు చేస్తున్నారని నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. క్లాసిక్ కార్లు, లగ్జరీ హ్యాండ్‌బాగ్‌లు, వైన్, అరుదుగా లభించే విస్కీ, ఫర్నీచర్, వజ్రాలు, నాణేలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్త ధోరణిని పరిశీలించినప్పుడు విలాస వాచీలు తొలిస్థానంలో ఉండగా.. క్లాసిక్ కార్లు రెండో స్థానంలో ఉన్నాయి.

2023లో కళాఖండాల్లో పెట్టుబడులు 11% ప్రతిఫలాన్ని ఇవ్వగా.. 10 ఏళ్ల కాలానికి అరుదుగా లభించే విస్కీ దాదాపు 280% ప్రతిఫలాన్ని ఇచ్చిందని నైట్ ఫ్రాంక్ లగ్జరీ ఇన్వెస్ట్‌మెంట్ ఇండెక్స్ పేర్కొంది.అయిదేళ్లలో 50% పెరగనున్న సంపన్నులు,గతేడాదిలో 13,263 మంది,అంతర్జాతీయంగా 6.26 లక్షల పైమాటే,భారత్‌లో సంపన్నుల సంఖ్య 2022తో పోలిస్తే 2023లో 6% పెరిగి 13,263కు చేరింది. అయిదేళ్లలో అంటే 2028 కల్లా వీరి సంఖ్య 50.1% పెరిగి 19,908కు చేరుతుందని నైట్‌ఫ్రాంక్ అంటోంది. 2024లోనూ తమ సంపద పెరుగుతుందని 90% మంది యూహెచ్ఎన్‌డబ్ల్యూఐలు భావిస్తున్నారు. సంపద వృద్ధి 10% కంటే ఎక్కువే ఉంటుందని 63% మంది అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయంగా చూస్తే వచ్చే అయిదేళ్లలో 28.1% వృద్ధితో 8,02,891 మంది సంపన్నులు అవుతారని ఆ సంస్థ పేర్కొంది. 2023లో 4.2% వృద్ధితో వీరి సంఖ్య 6,26,619కి పెరిగింది.సంపన్నుల సంఖ్య వృద్ధి విషయంలో తుర్కియే(9.7%) అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత అమెరికా(7.9%), భారత్(6.1%), దక్షిణకొరియా(5.6%), స్విట్జర్లాండ్(5.2%) ఉన్నాయి.

## స్వల్ప లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు.. నిఫ్టీ ఏ 21,960



ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి.కొనుగోళ్ల అండతో కాసేపటికే పుంజుకొని స్వల్ప లాభాల్లోకి ఎగబాకాయి. ఉదయం 9:28 గంటల సమయంలో సెన్సెక్స్ 89 పాయింట్ల లాభంతో 72,394 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 10 పాయింట్ల స్వల్ప లాభంతో 21,960 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.82.88 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్‌-30 సూచీలో రిలయన్స్, ఎం అండ్ ఎం, టైటన్, మారుతీ, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా పసిఫిక్ ప్రధాన సూచీలు ప్రతికూలంగా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.54 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం నికరంగా రూ.1,879.23 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు ' రూ.1,827.45 కోట్ల స్టాక్స్‌ను కొనుగోలు చేశారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇంత పెద్ద విగ్గు.. ఎప్పుడైనా చూశారా?



ఇందులో ఎక్కువభాగం మహిళలే ఉంటున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ కూడా ఇదే కోవకు చెందుతుంది. 2017లో అమెరికా తార డ్రూ బ్యారీమోర్ ఓ టీవీ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల వెడల్పు గల విగ్గు ధరించి రికార్డు సృష్టించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకున్న డానీ తను కూడా అంతకంటే పెద్ద విగ్గు తయారుచేసి ధరించాలనుకుంది. ఈక్రమంలో ఇటీవలే 8 అడుగుల 6 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఆమె గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందామా...

### ఆ కార్యక్రమం చూసి...

అమెరికా తార డ్రూ బ్యారీమోర్ 2017లో ఓ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ విగ్గును నిపుణులైన కెల్లీ హాన్సన్, రాండీ కార్ఫాగ్నోలు తయారుచేశారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ ఈ కార్యక్రమాన్ని చూసి ఎంతో స్ఫూర్తి పొందింది. తను కూడా పెద్ద విగ్గు తయారు చేసి ధరించాలనుకుంది. అయితే స్వతహాగా ఆర్టిస్ట్ అయినా డానీకి ఇలా విగ్గు తయారు చేయడంలో ఎలాంటి అనుభవం లేదు. కానీ, తను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలనుకుంది.రెండు నెలలు శ్రమించి...డానీ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి పక్కా ప్రణాళికను రూపొందించుకుంది. విగ్గు డిజైన్ కోసం డ్రూ ధరించిన విగ్గునే స్ఫూర్తిగా తీసుకుంది. అందులో చిన్న చిన్న మార్పులు చేస్తూ ఒక డిజైన్‌ను రూపొందించింది. ఇందుకు కావాల్సిన సింథటిక్ జుట్టు, పెద్ద రిబ్బన్లు, ఫ్యాబ్రిక్‌ను సిద్ధం చేసుకుంది. అయితే విగ్గు తయారు చేయడంలో ఇంతకు ముందు ఎలాంటి నైపుణ్యం లేకపోవడంతో విగ్ ఆర్టిస్ట్ మెగ్ విల్సన్ సహాయం తీసుకోవాలనుకుంది. అయితే విగ్గు తయారు చేసే క్రమంలో ఆమెకు ఒక సవాలు ఎదురైంది. రికార్డు సాధించాలంటే పెద్ద విగ్గు తయారు చేయడమే కాకుండా దానిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ధరించాలి. అప్పుడే రికార్డు సాధ్యమవుతుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మెగ్‌తో కలిసి రెండు నెలలు నిర్విరామంగా శ్రమించి విగ్గు తయారు చేసింది. ఇందుకోసం దాదాపు నాలుగు వేల ఆస్ట్రేలియా డాలర్లు ఖర్చు పెట్టిందట. అంటే మన కరెన్సీలో సుమారు 2.20 లక్షలు అన్నమాట.

### ప్రదర్శన కూడా భారీగానే..!

రెండు నెలల పాటు శ్రమించి తయారు చేసిన విగ్గుకు అంతే స్థాయిలో ప్రచారం కల్పించాలనుకుంది డానీ. ఇందుకోసం అడిలైడ్‌లోనే అతి పెద్ద గ్యాలరీ అయిన 'ఏస్ గ్యాలరీ'ని ఎంచుకుంది. ఇటీవలే జరిగిన ఓ ఎగ్జిబిషన్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల ముందు దీనిని ప్రదర్శించింది. ప్రదర్శనకు ముందు డ్రూ రికార్డును ప్రస్తావిస్తూ మెగ్‌తో కలిసి తాను స్వయంగా పెద్ద విగ్గు తయారుచేశానని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత అభిమానుల చప్పట్ల నడుమ ఆ విగ్గును ధరించింది. ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ విగ్ మేకర్ మ్యాట్ జాన్సన్ కూడా ఉన్నారు. ఆ తర్వాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందించారు. అయితే దీనికి సంబంధించిన వీడియోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇటీవలే తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనికి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది.

## చిట్టిపొట్టి మిఠాయిలొచ్చాయ్!



నాలుగు గులాబ్‌జామున్లు ఒకేసారి నోట్లో వేసుకోగలరా... అరిసెను తుంచకుండా అమాంతం నమిలి మింగేయగలరా... భోజనంతో పాటు ఒకటికి నాలుగు బొబ్బట్లు తింటారా...ఇదివరకేమో కానీ ఇప్పుడైతే వాటన్నింటికీ 'యస్' చెప్పేయొచ్చు... ఎందుకంటే ఈ మిఠాయిలన్నీ చిట్టిసైజుల్లో వచ్చేశాయి మరి!'మిఠాయి'... ఈ పేరు వినగానే నోట్లో నీళ్లూరిపోతాయి. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ ఇది తాయిలమే. అంతేనా... ఉద్యోగం వచ్చినా, పెళ్లి కుదిరినా, పాపాయి పుట్టినా, ఇల్లు కొన్నా... ఇలా జీవితంలో జరిగే ఆనందకరమైన సందర్భాలన్నింటినీ తీపితోనే పంచుకుంటాం. పండుగలన్నింటినీ స్వీట్లతోనే చేసుకుంటాం. శుభకార్యాలకు సూచిక లాంటిది కాబట్టే అన్ని వేడుకల్లోనూ రకరకాల మిఠాయిల్నీ చేర్చుతాం. కానీ ప్రస్తుతం- ఆరోగ్యపరంగా పాటిస్తున్న డైట్ల వల్లనో, లావు పెరగకూడదనో చాలా వరకూ మిఠాయిల్ని తినడం తగ్గించేస్తున్నారు. 'అమ్మో అంత తినలేం అంటూ' అరిసెలు, కజ్జికాయలు, బొబ్బట్ల లాంటి సంప్రదాయ స్వీట్ల జోలికే వెళ్లడం లేదు. ఇంటికొచ్చిన అతిథులు కూడా ఒకటి పూర్తిగా తినలేక, కాస్త తుంచేసి వదిలేయడం ఇష్టం లేక తినాలని అనిపించినా ముట్టుకోరు. మరి వీటన్నింటికీ పరిష్కారమే లేదా అంటే... కచ్చితంగా ఉందంటూ ఈ మినీ స్వీట్లకు రూపమిచ్చారు మిఠాయిల తయారీదారులు. ఇప్పటి వరకూ రుచుల్లోనే బోలెడన్ని వెరైటీల్ని తీసుకొస్తే... ఈమధ్య ఆకారాన్ని మార్చేసి చిట్టి మిఠాయిల్ని తయారుచేస్తున్నారు.ఎన్ని రకాలో...కొంతమంది గృహిణులు- పిల్లల కోసమనో, తినడానికి సులువుగా ఉంటుందనో చెక్కలూ బొబ్బట్లూ లాంటి పిండివంటల్ని మామూలు వాటికన్నా చిన్న సైజులో చేస్తుంటారు. సౌకర్యంగా ఉండే ఆ పద్ధతినే పాటిస్తూ ఇప్పుడు అన్ని రకాల మిఠాయిల్నీ మరింత చిన్నగా మినీ స్వీట్లలా మారుస్తున్నారు. నిమ్మకాయంత ఉండే గులాబ్‌జామ్ ద్రాక్ష పండు సైజులో, పూరీ అంత ఉండే బొబ్బట్లు, అరిసెలు... రూపాయి నాణెమంత పరిమాణంలో ఉంటాయి. ఇంకా పూతరేకులు, కజ్జికాయలు, కాజాల్లాంటివెన్నో అంగుళం సైజులో వస్తున్నాయి. అంతేనా, చిట్టి పరిమాణాల్లో బటన్ బాదుషా, బటన్ జాంగ్రీలూ వచ్చాయి. ఈ స్వీట్లే కాదు, చెక్కల్లాంటి కొన్ని పిండివంటలూ రూపాయి బిళ్ళల్లా పది ఇరవై కలిపితే గుప్పెడు నిండేలా దొరుకుతున్నాయి. స్వీట్ షాపుల్లోఇలా రెడీమేడ్‌గా అందుబాటులో ఉన్న చిట్టి మిఠాయిలతోపాటు మనకు కావాల్సిన పిండివంటల్నీ నచ్చినట్టు మినీ సైజుల్లో ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకోవచ్చు. వీటిని తయారుచేయడం కాస్త శ్రమే కావొచ్చు కానీ మొత్తం ఒక్కసారే నోట్లో పెట్టుకునేలా ఉండే వీటి సైజు వల్ల లాభాలు మాత్రం చాలానే ఉన్నాయి. స్వీట్లు తినాలనిపించినప్పుడు పూర్తిగా నోరు కట్టేసుకోకుండా వీటిని ట్రై చేయొచ్చు. పైగా ఈ చిట్టి మిఠాయితో వృథా అవుతుందన్న ఇబ్బందితో ఎక్కువ తినాల్సిన అవసరమే రాదు. ముఖ్యంగా పిల్లలు కూడా కాస్త తింటూ కాస్త వదిలేస్తూ మిఠాయిని చెత్తబుట్టలో పారేయరు. సౌకర్యంతోపాటూ చూడ్డానికీ ముచ్చటగా కనిపించే ఈ మినియేచర్ మిఠాయిలు వేడుకల్లోనూ సరికొత్తగా కనిపిస్తాయి. 'నో చెప్పకుండా చటుక్కున తినేలా ఉన్న ఈ చిట్టి మిఠాయిల ఐడియా అదిరిపోయిందే' అంటూ అతిథుల నుంచి ప్రశంసలూ అందిస్తాయి.

## అసలే.. పరీక్షల సమయం!

పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలిలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు. పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్‌డ్ డైట్ ద్వారానే వీలవుతుంది. శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది. సమన్వయంగా.. కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయులు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి. అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు



వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తుల్లోని కార్బొహైడ్రేట్లు, కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.అసమానతగా..మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి.



# కృతి శెట్టి అందుకు ఒప్పేసుకుందా..?

ఇదిలా ఉంటే ఈ సినిమాలో కృతి శెట్టి రొమాంటిక్ రోల్ చేసిందని తెలుస్తుంది. సినిమాలో అమ్మడు లిప్ లాక్ కూడా ఇచ్చిందని టాక్. ఉప్పెన భామ కృతి శెట్టి ఫస్ట్ సినిమాతో ఎలాగైతే సూపర్ క్రేజ్ తెచ్చుకుందో అదే ఫాం తో ఒక అరడజను సినిమాల దాకా చేసింది. ఆ తర్వాత అనూహ్యంగా అమ్మడికి బ్యాడ్ లక్ వెంటాడింది. చేస్తున్న సినిమాలన్నీ ఫ్లాప్ అవుతుండటంతో కృతి శెట్టికి ఆఫర్లు తగ్గాయి. రామ్ తో చేసిన ది వారియర్ ఇచ్చిన షాక్ తో కృతి శెట్టికి మరో ఆఫర్ కూడా లేకుండా పోయింది. అయితే ప్రస్తుతం శర్వానంద్ 35వ సినిమాలో ఛాన్స్ అందుకుంది కృతి శెట్టి. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. శ్రీరాం ఆదిత్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ కొంత భాగం ఫారిన్ లో జరుపుకున్నారని తెలుస్తుంది. ఈ సినిమాలో నాలుగేళ్ల బాబు ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నాడని తెలుస్తుంది. శ్రీరాం ఆదిత్య తనయుడు ఆ పాత్రలో నటిస్తున్నారట. అందుకే ఈ సినిమాకు అని లేదా మనమే అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కృతి శెట్టి రొమాంటిక్ రోల్ చేసిందని తెలుస్తుంది. సినిమాలో అమ్మడు లిప్ లాక్ కూడా ఇచ్చిందని టాక్. అవకాశాలు తగ్గుతున్నాయి అనుకున్న టైం లో హీరోయిన్స్ గేరు మార్చక తప్పదు. ఈ క్రమంలో కృతి శెట్టి కూడా ఈమధ్య గ్లామర్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది. అది చాలదు అన్నట్టు ఇప్పుడు సినిమాల్లో గ్లామర్ రోల్స్, లిప్ లాక్స్ కి రెడీ అంటుందట. అందులో భాగంగా చేతిలో ఉన్న శర్వానంద్ సినిమాలో కూడా కృతి శెట్టి లిప్ లాక్ ఇచ్చిందని టాక్. అంతా కూడా ఎవరికి వారు కొన్ని హద్దులు పెట్టుకుంటారు. వాటిని దాటే రిస్క్ చేయరు. కానీ కొంతమంది మాత్రం అవకాశాలు సన్నగిల్లుతున్నాయ్ అనిపించినప్పుడు కాస్త గ్లామర్ డోస్ పెంచుతారు. కృతి శెట్టి కూడా అవకాశాల కోసం ఇన్నాళ్లు పెట్టుకున్న కండీషన్స్ కొన్నిటిని సడలిస్తుందని తెలుస్తుంది.

# జీవితంలో అలాంటి స్క్రిప్ట్ ను చదవలేదు



ఉత్తరాది ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ 'సీతా రామం' సినిమా తో తెలుగు లో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత తెలుగు లో మరో సినిమాకు కమిట్ అవ్వడానికి ఆరు నెలల సమయం తీసుకుంది. తెలుగు లో ఈ అమ్మడు నటించాలని భావించినప్పటికి సీతారామం సినిమాలోని సీత స్థాయి పాత్ర దక్కడానికి ఇంత సమయం పట్టిందని మృణాల్ పేర్కొంది.ఈ అమ్మడు నటించిన గుమరాహ్ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా మృణాల్ మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా ప్రస్తుతం నానితో చేస్తున్న సినిమా కథ గురించి మరియు ఆమె పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.నాని తో చేస్తున్న సినిమా యొక్క మొదటి షెడ్యూల్ పూర్తి అయింది. ఇప్పటి వరకు నా జీవితంలో అలాంటి స్క్రిప్ట్ ను చదవలేదు. కథ మరియు అందులోని పాత్రలను దర్శకుడు చూపించే విధానం ప్రతి ఒక్కరికి సర్ ప్రైజింగ్ గా ఉంటుందని మృణాల్ చెప్పుకొచ్చింది. నాని కూడా ఈ చిత్రం కథ చాలా విభిన్నంగా ఉంటుందని గతంలో చెప్పుకొచ్చాడు.హీరోయిన్ గా తాను హిందీ తో పాటు తెలుగు లో కూడా వరుసగా సినిమా లు చేయాలని కోరుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చింది. అయితే సీత పాత్ర చేసిన తనకు ఆ స్థాయి పాత్ర అయితేనే బాగుంటుంది అంటూ కొందరు అలాంటి పాత్రలు వచ్చినప్పుడు తప్పకుండా ఆఫర్ ఇస్తాను అన్నట్లుగా చెబుతున్నారట.నానితో చేస్తున్న సినిమా తర్వాత మృణాల్ మరింత బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్ గా మృణాల్ హిందీలో వరుసగా నటిస్తూ కూడా తెలుగు మరియు ఇతర సౌత్ భాషల్లో నటించేందుకు ఓకే చెబుతున్న నేపథ్యంలో ముందు ముందు స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగే అవకాశాలు ఉన్నాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# ఈ శుభవార్త సరే కానీ 'కల్కి' సంగతేంటి?



ఒక శుభవార్త చాలా మంచి విషయాలను మోసుకు వస్తుంది. కానీ అదే మంచి వార్త కొందరిలో టెన్షన్ కి కూడా కారణమవుతుంది ఒక శుభవార్త చాలా మంచి విషయాలను మోసుకు వస్తుంది. కానీ అదే మంచి వార్త కొందరిలో టెన్షన్ కి కూడా కారణమవుతుంది. ఇప్పుడు దీపిక పదుకొనే శుభవార్త చెప్పింది. తాను సెప్టెంబర్ లో మొదటి బిడ్డను ప్రసవించబోతున్నానని సోషల్ మీడియాల్లో నిగూఢమైన పోస్ట్ చేసింది. రణబీర్ – దీపిక జంట తల్లిదండ్రులు కాబోతున్నారు. ఇది స్టార్ కపుల్ ఇంట శుభతరుణం. కానీ అదే సమయంలో దీపిక నటిస్తున్న ప్రస్తుత సినిమాల గురించి ఒక ప్రశ్న తలెత్తుతుంది. దీపిక ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసేసిన వాటికి ప్రచారకార్యక్రమాలు పెండింగ్ లో ఉన్నాయి. ఒకవేళ షూటింగ్ పూర్తి చేయకపోతే పెండింగ్ చిత్రీకరణను ముగించి రిలీజ్ ముందు ప్రమోషన్స్ లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే ప్రభాస్ – దీపిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కల్కి 2898 చిత్రీకరణ ఎంతవరకూ పూర్తయింది? అనేదాని గురించిన పూర్తి సమాచారం కానీ, ఇందులో దీపిక పాత్ర చిత్రణ పూర్తయిందా లేదా? అనే దానిపై కానీ వివరాలు ఏవీ లేవు. గర్భధారణ కన్ఫర్మేషన్ ని బట్టి దీపిక ప్రతిదీ ప్లాన్ చేసి ఉంటుందని ప్రస్తుతం అంతా భావిస్తున్నారు. అంటే కల్కిలో తన పాత్ర చిత్రీకరణ ఇప్పటికే పూర్తయి ఉండాలి. అలా జరిగితే షూటింగులకు టెన్షన్ లేదు. తదుపరి ఆమె ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే సరిపోతుంది. ఈ సెప్టెంబర్ లో మొదటి బిడ్డను ప్రసవించనున్నట్టు ప్రకటించింది కాబట్టి మేలో విడుదల కానున్న కల్కి ప్రమోషన్స్ కి దీపిక అటెండవ్వాల్సి ఉంటుంది. ప్రసవానికి నాలుగు నెలల ముందు చురుగ్గా ప్రమోషన్స్ లో పాల్గొనడం కుదురుతుందా? అన్నది సస్పెన్స్.

# నానితోనే మళ్లీ ఆ డైరెక్టర్..?



సరిపోదా శనివారం అంటూ రాబోతున్న ఈ సినిమాలో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. టాలీవుడ్ లో ప్రస్తుతం వరుస సినిమాలు వాటికి తగినట్టుగానే వరుస హిట్లు కొడుతున్న హీరోల్లో న్యాచురల్ స్టార్ నాని కూడా ఉన్నాడు. దసరా, హాయ్ నాన్న సినిమాల హిట్లతో లాస్ట్ ఇయర్ ఇండస్ట్రీకి తన కంట్రిబ్యూషన్ ఇచ్చేసిన నాని ఈ ఇయర్ కూడా అందుకు తగినట్టుగానే ప్లాన్ చేసుకున్నాడు. నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. సరిపోదా శనివారం అంటూ రాబోతున్న ఈ సినిమాలో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా తర్వాత సుజిత్ డైరెక్షన్ లోనే సినిమా ఉంటుందని తెలుస్తుంది. రీసెంట్ గా నాని బర్త్ డే కానుకగా నాని సుజిత్ కాంబో మూవీని అనౌన్స్ చేశారు. ఇదిలాఉంటే నానితో తీసిన డైరెక్టర్ మళ్లీ నానినే కావాలని అంటున్నారు. నానితో దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మళ్లీ నానితోనే సినిమా చేయాలని చూస్తున్నాడట. ఇదే క్రమంలో నానితో శ్యామ్ సింగ రాయ్ సినిమా చేసి హిట్ అందుకున్న డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ కూడా నానినే తన నెక్స్ట్ హీరో అనేస్తున్నాడు. అసలైతే రాహుల్ ఈమధ్య నందమూరి బాలకృష్ణకు ఒక కథ వినిపించాడని ఆయన నుంచి రెస్పాన్స్ కోసం వెయిట్ చేస్తున్నాడని అన్నారు. అయితే రాహుల్ బాలయ్య కాంబో కుదరకపోతే మరోసారి శ్యామ్ సింగ రాయ్ కలయికలో సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే నాని కోసం ఒక అద్భుతమైన కథ రెడీ చేశాడట రాహుల్. త్వరలోనే నానిని కలిసి కథ చెప్పేందుకు చూస్తున్నాడట. నాని సరిపోదా శనివార పూర్తి చేయడం ఆలస్యం సుజిత్ సినిమా సెట్స్ మీదకు వెళ్తుంది. ఇక అది పూర్తి చేశాక శ్రీకాంత్ ఓదెల లైన్ లో ఉన్నాడు. మరి రాహుల్ తో సినిమా ఎప్పటికి కుదురుతుందో చూడాలి. బాలయ్య ఛాన్స్ ఇస్తే ముందు ఆయనతో సినిమా చేసి ఆ తర్వాత నానితో సినిమా చేయాలని చూస్తున్నాడు రాహుల్. మరి శ్యామ్ సింగ రాయ్ డైరెక్టర్ నెక్స్ట్ ఎవరితో చేస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. బాలకృష్ణ ఓకే అంటే 109వ సినిమా తర్వాత వెంటనే సెట్స్ మీదకు వెళ్తుంది. కానీ నాని తో అంటేనే మరో ఏడాది దాకా రాహుల్ వెయిట్ చేయాల్సి ఉంటుంది.

# 2024లో బిగ్ స్క్రీన్ మీద కనిపించని హీరోయిన్లు వీరే!



కొత్త ఏడాదిలో అలరించడానికి రెడీ అవుతున్న ఆ హీరోయిన్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.ఏటా తమ అందచందాలతో సినీ ప్రియులను అలరించే పలువురు హీరోయిన్లు.. 2024లో బిగ్ స్క్రీన్ మీద కనిపించలేదు. చేతి నిండా ప్రాజెక్ట్స్ తో ఏడాది పొడవునా బిజీగా ఉన్నప్పటికీ, అనుకున్న విధంగా సినిమాలు విడుదల అవ్వకపోవడంతో ఈ సంవత్సరం సందడి చేయలేకపోయారు. అయితే ఈసారి తెరపై కనిపించకపోయినా, 2025లో మాత్రం అస్సలు తగ్గేదేలే అంటున్నారు. కొత్త ఏడాదిలో అలరించడానికి రెడీ అవుతున్న ఆ హీరోయిన్లు ఎవరో ఇప్పుడు చూద్దాం. గతేడాది చివర్లో 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాతో హిట్టు కొట్టిన సౌత్ క్వీన్ అనుష్క శెట్టి.. ఈ ఏడాది 'ఘాటీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి ప్రయత్నించింది. కానీ కుదరలేదు. క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా వచ్చే సమ్మర్ లో థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరోవైపు స్వీటీ మలయాళ డెబ్యూ మూవీ 'కథనార్: ది వైల్డ్ సోర్సెరర్' కూడా రిలీజ్ కు రెడీ అవుతోంది2023లో 'శాకుంతలం', 'ఖుషి' సినిమాలతో సందడి చేసిన అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభు.. ఈ ఇయర్ లో బిగ్ స్క్రీన్ మీద కనిపించలేదు. కాకపోతే ఇటీవల 'సిటాడెల్: హనీబన్నీ' అనే వెబ్ సిరీస్ తో ఓటీటీలో అలరించింది. ఆ మధ్య తన సొంత ప్రొడక్షన్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాని ప్రకటించింది. ఆ తర్వాత దీనికి సంబంధించిన ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. కానీ ఈ మూవీ వచ్చే సంవత్సరం విడుదల అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. 'వాల్తేరు వీరయ్య', 'వీర సింహా రెడ్డి', 'సలార్ పార్ట్–1' వంటి మూడు బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్న శృతి హాసన్.. ఈ ఏడాది సైలెంట్ అయిపోయింది. కానీ నెక్స్ట్ ఇయర్ మాత్రం 'కూలీ' సినిమాతో ఆడియన్స్ ముందుకు రాబోతోంది. 'సలార్ 2' కూడా లైనప్ లో ఉంది కానీ, అది ఎప్పుడు సెట్స్ మీదకు వెళ్తుందనేది తెలియడం లేదు. గ్యాప్ లేకుండా సినిమాలు చేసే నయనతారకు కూడా ఈ ఇయర్ లో గ్యాప్ వచ్చింది. కానీ వచ్చే ఏడాది మాత్రం దాదాపు 8 ప్రాజెక్ట్స్ తో రాబోతోంది. కాకపోతే వీటిల్లో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా లేదు.అందాల భామ నిధి అగర్వాల్ తెలుగు తెరపై కనిపించి మూడేళ్లు దాటింది. ఇప్పుడు 'హరి హర వీరమల్లు', 'ది రాజాసాబ్' వంటి రెండు పాన్ ఇండియా సినిమాల మీద బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. ఇవి రెండూ వచ్చే వేసవిలో విడుదల కాబోతున్నాయి. 'ఎఫ్ 3'లో స్పెషల్ సాంగ్ లో మెరిసిన బుట్టబొమ్మ పూజా హెగ్డే.. తెలుగు సినిమా చేసి రెండేళ్లు దాటిపోయింది. ఈ ఏడాది ఆమె నటించిన సినిమా లేకుండానే గడిచిపోయింది. అయితే ప్రస్తుతం అమ్మడు 'సూర్య 44', 'దలపతి 69', 'దేవా'తో సహా నాలుగు చిత్రాలు చేస్తోంది. 'భోళా శంకర్' తర్వాత తెలుగు తెరకు దూరమైన మిల్కీ బ్యూటీ తమన్నా.. వచ్చే ఏడాది 'ఓదెల 2' చిత్రంతో పలకరించనుంది. రెండేళ్ల క్రితం ఆడియన్స్ కు 'థ్యాంక్యూ' చెప్పిన రాశీ ఖన్నా.. సమ్మర్ లో 'తెలుసు కదా' అంటూ రాబోతోంది. దీంతో పాటుగా ఆమె చేతిలో రెండు తమిళ, హిందీ చిత్రాలు ఉన్నాయి. 'ది గోట్' స్పెషల్ సాంగ్ లో తళుక్కున మెరిసిన త్రిష కృష్ణన్.. నెక్స్ట్ ఇయర్ హాఫ్ డజన్ సినిమాతో రానుంది. వాటిల్లో 'విశ్వంభర' లాంటి తెలుగు ప్రాజెక్ట్ కూడా ఉంది. ఇలా అనేక మంది ముద్దుగుమ్మలు 2025లో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. మరి వీరిలో ఎవరెవరికి విజయాలు వరిస్తాయో చూడాలి.

విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20

NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI ,
Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.